




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 226, పేజీలు - 08

శనివారం, జనవరి 31, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







# తెలంగాణలో డైవర్షన్ డ్రామా

## - కేసీఆర్‌ను మించి రేవంత్ పాలిటిక్స్

(గౌటీ బాల సాయి తిలక్ - ప్రశ్న న్యూస్)


తెలంగాణలో 12 ఏళ్లుగా డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగుతున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్, కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొదటి నాలుగున్నరేళ్లు టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకున్న కేసీఆర్ ప్రతిపక్షం లేకుండా చేయాలనుకున్నారు. ఇక 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లి డైవర్షన్ పాలిటిక్స్‌కు కొత్త అర్థం చెప్పారు. ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్న సమయంలోనే ఎన్నికలకు వెళ్లి మరోమారు అధికారంలోకి వచ్చారు. తమ ప్రభుత్వం విమర్శలు లేదా ఆరోపణలు పెరిగినప్పుడు కేంద్ర బీజేపీపై దాడి చేయడం, బండి సంజయ్ వంటి నాయకులపై ప్రెస్‌మీట్లు నిర్వహించడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేసేవారు. ఇది క్లాసిక్ డైవర్షన్ టాక్టిక్‌గా మారింది. సొంత సమస్యల నుంచి దూరం చేయడానికి విమర్శకులపై ప్రతిదాడి చేసేవారు.

### రేవంత్ రాజ్‌లో మరింత ఎక్కువగా..

ప్రస్తుతం తెలంగాణలో రేవంత్ రాజ్ నడుస్తోంది. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇప్పుడు రేవంత్ కూడా కేసీఆర్‌ను మించిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేదనిపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తన వ్యూహాన్ని మరింత షార్ప్‌గా అమలు చేస్తున్నారు.

### మూసీ ఆక్రమణల కూల్చివేత వేళ..

మూసీ శుద్ధీకర ప్రాజెక్ట్‌పై హైదరాబాద్ ప్రజల్లో రేవంత్ సర్కార్‌పై వ్యతిరేకత వచ్చింది. మూసీ ఆక్రమణల కూల్చివేతతో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిని ప్రతిపక్ష బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మలచుకోవాలని భావించింది. దీంతో రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫార్ములా ఈ రేసు కేసులో నోటీసులు జారీ చేశారు. హైడ్రా కూల్చివేతలపై మొదట్లో హైదరాబాద్ వాసుల్లో హర్షం వ్యక్తమైంది. కానీ తర్వాత పెద్దల ఇళ్లు కూల్చకుండా పేదలవి కూల్చడంపై వ్యతిరేకత వచ్చింది. దీని నుంచి దృష్టి మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీని తెరపైకి తెచ్చారు.



### హెచ్‌సీయూ భూముల విషయంలో..

హెచ్‌సీయూ భూములను అమ్మేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ఈమేరకు భూముల్లోని చెట్లను బుల్డోజర్లతో తొలగించడం రాష్ట్రవ్యాపంగా రచ్చకు తెరలేపింది. అడవిని తొలగిస్తున్నారని, వన్యప్రాణులను చంపేస్తున్నారని మీడియాలో పెద్ద ఎత్తుక కథనాలు వచ్చాయి. పర్యావరణ ప్రేమికులు కోర్టును ఆశ్రయించారు. దీంతో యథాతథ స్థితి కొనసాగించాలని న్యాయస్థానాలు స్టే విధించాయి. దీనిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించింది. ఈ సమయంలోనూ రేవంత్‌రెడ్డి ప్రజల దృష్టి మళ్లించేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ అంశాన్ని తెరపైకి తెచ్చారు.

### తాజాగా బొగ్గు గనుల వ్యవహారం..

తాజాగా, నైనా బొగ్గు టెండర్‌లో భట్టి విక్రమార్క,

2లో..

## విలీనం కాబోతున్న రెండు ఎన్సీపీలు

### - చీఫ్ రేసులో నలుగురు నేతలు



**ముంబై (ప్రశ్న న్యూస్)** మహారాష్ట్ర రాజకీయాలు దేశంలో ఎప్పుడూ సంచలనం రేపుతూనే ఉంటాయి. పార్టీల చీలికలు, కొత్త కూటములు కుంపట్లు, నేతల పార్టీల మార్పులు అధికార కూటమి బలం తగ్గిపోయి, అధికారం కోల్పోయి కొత్త కూటమి పగ్గాలు చేపట్టడం వంటి అనేక రకాల పరిణామాలు జరుగుతూనే ఉంటాయి. అయితే 2023లో ఎన్సీపీ రెండుగా చీలిపోయి శరద్ పవార్ వర్గం, అజిత్ పవార్ వర్గంగా రెండు పార్టీలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే ఎన్సీపీని చీల్చిన అజిత్ పవార్ బీజేపీ, షిండే శివసేన కూటమిలో చేరి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే కొద్ది రోజుల క్రితం మళ్లీ రెండు వర్గాలు కలవాలనే చర్చలు జరుగుతున్న వేళ బారామతిలో జరిగిన విమాన ప్రమాద ఘటనలో అజిత్ పవార్ దుర్మరణం పాలయ్యారు. ఈ క్రమంలోనే అజిత్ పవార్ చనిపోయినప్పటికీ రెండు వర్గాలు కలిసిపోవాలనే నిర్ణయాన్ని మాత్రం ముందుకు తీసుకెళ్లాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయిన తర్వాత రెండు పార్టీలు కలిసిపోనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఫిబ్రవరి రెండో వారంలో దీనికి సంబంధించిన

2లో..

## డేంజర్‌జోన్‌లో హైదరాబాద్

### - బెంగళూరు, చెన్నైలను దాటేసి మరి!



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతదేశంలో మెట్రో నగరాలలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుంది. ఇప్పటికే ఢిల్లీలో గాలి నాణ్యత డేంజర్ జోన్ లోకి వెళ్ళగా, ఇక ప్రముఖ మెట్రో

2లో..

## ఆ మూడు కార్పొరేషన్లు కలిసిపోతాయి

- గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన

2లో..

## తెలంగాణ మున్సిపోల్స్.. నామినేషన్లు క్లోజ్

### - ఇక ప్రచార పర్వం షురూ
### - చివరి రోజు భారీగా దాఖలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు రిటర్నింగ్ అధికారుల వద్ద తమ నామినేషన్లు దాఖలు చేయగా, సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాల్లో ఉన్న అభ్యర్థుల పత్రాలను అధికారులు స్వీకరించారు. ఈ దశ ముగియడంతో ఎన్నికల ప్రక్రియ కీలక మలుపు తిరిగింది. గురువారం ఒక్కరోజే మొత్తం 7,403 నామినేషన్లు దాఖలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ప్రజల తీర్పుకు వెళ్లనున్నాయి. నామినేషన్ల పరిశీలన

2లో..

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

- పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్న పవన్
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు
- వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ




అమరావతి (ప్రశ్న న్యూస్) "నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు, ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో

2లో..

## మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం

- గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ - వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తులు - వీఐపీలకే ప్రాధాన్యమంటూ పోలీసులపై విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మేడారం మహా జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వన దేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. దీంతో మేడారం పరిసరాలు జనసంద్రంగా మారాయి. భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం అధికారులకు సవాలుగా మారింది. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి చేరడంతో గురువారం అర్ధరాత్రి నుంచే భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో మేడారం కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలు, జంపన్న వాగు భక్తులతో నిండిపోయాయి. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. జాతర ప్రశాంతంగా సాగుతోందని అధికారులు తెలిపారు. ఈ జాతరకు ప్రముఖుల తాకిడి కూడా కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం మేడారం సందర్శించి, సంప్రదాయ వస్త్రధారణలో తులాభారం మొక్కు చెల్లించుకున్నారు.

2లో..

## హార్వార్డ్‌లో నాయకత్వంపై శిక్షణ పూర్తి

### - మెరుగైన సేవలందించడంలో సాయపడుతుందని రేవంత్ సంతృప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని కెన్నడీ స్కూల్ వేదికగా ఆయన తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. 21వ శతాబ్దంలో నాయకత్వం అనే అంశంపై ప్రత్యేక శిక్షణ తీసుకున్న ఆయన, ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ తన సంతోషాన్ని వ్యక్తం

2లో..

## ఫామ్ హౌస్ విచారణకు సిట్ నో

### - కేసీఆర్‌కు మరోసారి నోటీసులు
### - ఆదివారం విచారణకు రావాలని సిట్ ఆదేశం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆదివారం అందుబాటులో ఉండాలని సూచించారు. ఫిబ్రవరి 1న మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని ఆదేశించారు. విచారణకు నందినగర్ నివాసంలో అందుబాటులో ఉండాలని సిట్ ఆదేశించింది. ఆయన

2లో..

## హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు

### - వైసీపీ మహాపాపం చేసిందన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ప్రాణాంతక రసాయనాలు కలిపారని, హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ కుట్రకు పాల్పడిందని టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) సంచలన ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్

2లో..

# తెలంగాణలో డైవర్షన్ డ్రామా

కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య ఆధిపత్య పోరు బయటపడింది. టెండర్ కోసం ఇద్దరు మంత్రులు పోటీ పడడం, భట్టికి చెందిన సంస్థకు అప్పగించే ప్రయత్నాలు జరగడం సంచలనమైంది. ఇదే సమయంలో కోమటిరెడ్డికి, ఓ ఐఏఎస్‌కు లింకు అంటగట్టడం, ఐఏఎస్‌లు అంతా ఒక్కటై కేసు పెట్టడం రేవంత్ సర్కార్‌కు మచ్చగా మారింది. దీంతో రేవంత్‌రెడ్డి మరోమారు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తెచ్చి మాజీ మంత్రి హరీశ్ రావు, కేటీఆర్, సంతోష్ రావులకు నోటీసులు ఇచ్చారు. విచారణ చేయించారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్త ట్విస్ట్..

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఈ సమయంలో, కాంగ్రెస్ మెజారిటీ మున్సిపాలిటీలను కైవసం చేసుకుని బలంగా కనిపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి భాగంగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ డ్రామాను సస్పెండ్ చేయడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేకతను అణచివేయాలని భావిస్తున్నారు.

## వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేలా..

ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. లోపాలు బయట పడిన సమయంలో విపక్ష నాయకులపై కేసులు పెట్టడం వల్ల ప్రజలు ప్రభుత్వ విఫలాలను మరచిపోతారు. ఇది కేవలం రాజకీయ డైవర్షన్ కాదు, విచారణల ద్వారా ఎదుగుదలను కూడా సృష్టిస్తుంది.
ఈ వ్యూహం కొంతమేర పని చేసినా, ప్రజలు దీర్ఘకాలిక సమస్యలు (మూసీ, టెండర్లు) మరచిపోరేలా లేదు. కేసీఆర్ తన హయాంలో చేసినట్లే రేవంత్ కూడా ఇదే మార్గం తీసుకుంటుంటే, ఎన్నికల్లో కాంగ్రెస్ బలం నిజమేనా అనేది పరీక్షించాలి. డైవర్షన్ పాలిటిక్స్ రాజకీయాల్లో సాధారణం కాబట్టి, దీర్ఘకాలంలో పాలసీలు, అభివృద్ధి చూపితేనే నిజమైన విజయం వస్తుంది.

# విలీనం కాబోతున్న రెండు ఎన్సీపీలు

ప్రాథమిక ప్రకటన వెలువడనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్సీపీ ఒక్కటైతే దానికి అధ్యక్షుడు ఎవరు ఉండాలి అనేది కూడా ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఎన్సీపీ చీఫ్ రేసులో నలుగురు నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. శరద్ పవార్ వర్గం నుంచి శరద్ పవార్ ఆయన కుమార్తె, బారామతి ఎంపీ సుప్రియా సూలే పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు, అజిత్ పవార్ వర్గం నుంచి అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్, సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ పేర్లు అధ్యక్షుడి రేసులో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఎవరికి అవకాశం దక్కుతుంది అనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది. ఇక రెండు వర్గాల సీనియర్ నేతలు వెల్లడించిన వివరాల ప్రకారం అజిత్ పవార్, శరద్ పవార్ ఇప్పటికే రెండు పార్టీలను కలిపేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి డిసెంబర్, జనవరి నెలల్లోనే పలుమార్లు సమావేశమైనట్లు తెలిపారు. మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బాబాయ్, అబ్బాయ్ కలిసి జాయింట్ ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రకటన చేయాలని కూడా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే వారం రెండు వర్గాలకు చెందిన నేతలు సమావేశమై పార్టీల విలీనానికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.మొదట్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న శరద్ పవార్ 1999లో బయటికి వచ్చి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే 2023 జులైలో శరద్ పవార్ సోదరుడి కుమారుడైన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి మహాయుతి కూటమికి మద్దతు పలికి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యారు. ఇందుకోసం అజిత్ పవార్‌కు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి దక్కింది. శరద్ పవార్‌కు అత్యంత సన్నిహితులైన ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ వాల్సే పాటిల్ వంటి కీలక నేతలు కూడా అజిత్ వర్గంలో చేరిపోయారు.

# తెలంగాణ మున్సిపోల్స్.. నామినేషన్లు క్లోజ్

శనివారం జరగనుంది. ఈ సందర్భంగా నామినేషన్ తిరస్కరణకు గురైన అభ్యర్థులకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. ఫిబ్రవరి 1న అప్పీళ్లు స్వీకరించగా, వాటిపై ఫిబ్రవరి 2న అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు. అభ్యర్థుల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు రిటర్నింగ్ అధికారులు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పూర్తి స్పష్టత రానుంది.

## పోలింగ్ ఫిబ్రవరి 11న..

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 13న నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలోని మున్సిపల్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పట్టణ పాలన దిశను నిర్దేశించే కీలక ఎన్నికలుగా వీటిని రాజకీయ వర్గాలు చూస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న పురపాలికల్లో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇందులో 26,80,014 మంది మహిళా ఓటర్లు, 25,62,369 మంది పురుషులు. 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లు సంఖ్యలో ముందుండటం ఈసారి ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. మున్సిపాలిటీలలో ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో కేవలం 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉండటం విశేషంగా మారింది. ఇది పట్టణాల పరిమాణం, జనసాంద్రతలో ఉన్న తేడాను స్పష్టంగా చూపిస్తోంది.

# హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు

టీమ్ (సిట్) దాఖలు చేసిన ఫైనల్ చార్జ్‌షీట్‌తో ఈ బండారం బట్టబయలైందని, ఇది స్లో పాయిజన్ ఇచ్చి హిందువులను హతమార్చే ప్రయత్నమేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేసి మహాపాపానికి ఒడిగట్టిన వైఎస్ జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ నివేదికలో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి, 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీకి సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి కల్తీ అని సిట్ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఈ రూ.250 కోట్ల విలువైన కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని, కోట్ల మంది హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన బోలే బాబా ఆర్గానిక్ డెయిరీ అనే సంస్థకు కనీస పాల సేకరణ సామర్థ్యం లేకపోయినా, కేవలం ఒకరిద్దరికి లబ్ధి చేకూర్చేందుకే నిబంధనలు మార్చి కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు."చుక్క పాలు లేకుండా లక్షల కిలోల నెయ్యి ఎలా వస్తుంది? పామాయిల్, ప్రాణాంతక రసాయనాలు, జంతు కొవ్వు (టాలో) కలిపి సింథటిక్ నెయ్యి తయారు చేసి శ్రీవారి ప్రసాదంలో వాడారు. ఎన్‌డీడీబీ నివేదికతో పాటు సిట్ రిపోర్ట్‌లోనూ నెయ్యిలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఇది హిందువులపై జరిగిన దాడి కాదా?" అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, అన్యమతస్థులు తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించగా, గత పాలకులు వారికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు తమ బ్యాంకు ఖాతాల వివరాలు సీబీఐకి ఇవ్వడానికి నిరాకరించారని, కానీ ఆయన పీఏ చిన్నప్ప ఖాతాలోకి కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని నిలదీశారు. గత పాలకుల ఒత్తిళ్లకు సంబంధించిన ఈ-మెయిళ్లు కూడా సిట్ వద్ద ఆధారాలుగా ఉన్నాయని చెప్పారు. తిరుమలలో జరిగిన ఈ అపచారానికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని, తప్పులు చేసి ఇప్పుడు యాగాలు చేస్తే పాపాలు పోవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యిలోని రసాయనాలపై పూర్తి నిజాలు తేలేందుకు మైక్రో డీఎన్ఏ టెస్ట్ చేయించాలని సిట్‌ను, న్యాయస్థానాన్ని కోరతామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ మహా కుంభకోణం వెలుగులోకి వచ్చిందని, టీటీడీ పవిత్రతను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# బీజేపీలో చేరిన హిందూ వాహిని నాయకుడు హరీష్

నిర్మల్,: నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింతకుంటవాడకు చెందిన హిందూ వాహిని నాయకుడు కందుల హరీష్, తన అనుచరులతో కలిసి శుక్రవారం బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరితో పాటు సుమారు 200 మంది యువకులు, మహిళలు కూడా కాషాయ కండువా కప్పుకున్నారు.
ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడు కార్పొరేషన్లు కలిసిపోతాయి

సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

## పేదల అభ్యున్నతికే 'పీ4'

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

## అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళు తున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

## ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం.

2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

## దాతృత్వానికి నిలువుటద్దం

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి.

కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని-వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# డేంజర్‌జోన్‌లో హైదరాబాద్

నగరాలు కూడా ఢిల్లీ బాటలో పడుతున్నాయి. తాజాగా దేశంలోని ప్రముఖ మెట్రో నగరాలైన బెంగళూరు, చెన్నైలను కూడా అధిగమిస్తూ హైదరాబాద్ మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా మారుతోంది.

## ప్రమాదంలో హైదరాబాద్

నగరంలో గాలి నాణ్యత రోజురోజుకు క్షీణించడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ప్రకారం, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పీఎం 2.5, పీఎం 10 కణాలు అనుమతించదగిన స్థాయి కంటే 3 నుంచి 4 రెట్లు ఎక్కువగా నమోదవుతున్నట్లు తాజాగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వెల్లడించింది. ఇది గాలి కాలుష్యం ఎంత ప్రమాదకర స్థాయికి చేరిందో సూచిస్తోంది.

## సికింద్రాబాద్ లో దారుణంగా పడిపోయిన గాలి నాణ్యత

ప్రభుత్వంతో పాటు ప్రజలు సైతం పొల్యూషన్ కంట్రోల్ కోసం చెయ్యాల్సిన బాధ్యతలను ఇది సూచిస్తుంది. ఇటీవల సికింద్రాబాద్ పరిధిలో గాలి నాణ్యత సూచీ అత్యంత ప్రమాదకరంగా 240కు చేరినట్లు అధికారులు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నివేదిక ప్రకారం, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉందని స్పష్టంగా వెల్లడైంది. కనుక ప్రజలు కూడా కాలుష్యాన్ని నివారించేలా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.

## కాలుష్యం పెరగటానికి కారణాలు ఇవే

వాహనాల పొగ, భారీగా జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల ఉత్పన్నమవుతున్న ధూళి, పరిశ్రమల కాలుష్యం, వాతావరణ మార్పులు వంటి అంశాలు గాలి నాణ్యత పడిపోవడానికి ప్రధాన కారణాలు గా నిపుణులు చెబుతున్నారు. విపరీతమైన రద్దీతో పాటు, జరుగుతున్న నిర్మాణాల వలన కాలుష్యం గాలిలోనే నిలిచిపోవడం వల్ల పరిస్థితి మరింత తీవ్రంగా మారుతోందని హెచ్చరిస్తున్నారు.

## ఆరోగ్యం విషయంలో జాగ్రత్త

ఈ పరిస్థితుల్లో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకపోవడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు అవసరమని చెబుతున్నారు. గాలి కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టకపోతే హైదరాబాద్‌లో ప్రజారోగ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# ఫామ్ హౌస్ విచారణకు సిట్ నో

అభ్యర్థించినట్టుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ప్రశ్నించేందుకు నిరాకరించారు అధికారులు. కేసీఆర్ 65 ఏళ్లు పైబడిన వ్యక్తి కాబట్టి సీఆర్‌పీసీ సెక్షన్ 160 నిబంధనల ప్రకారం ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలవకుండా, ఆయన నివాసంలోనే విచారించాల్సి ఉంటుంది. అందుకే సిట్ అధికారులు ఆయనను హైదరాబాద్ పరిధిలోని నందినగర్ నివాసాన్ని ఎంచుకోవాలని సూచించారు . హైదరాబాద్‌కి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్రవెల్లి ఫాంహౌస్ లో విచారించడానికి నిరాకరించారు. దర్యాప్తు సౌలభ్యం కోసం, భద్రతా కారణాల దృష్ట్యా విచారణను హైదరాబాద్ నగర పరిధిలోనే నిర్వహించాలని సిట్ నిర్ణయించింది. దీనిపై స్పందించిన కేసీఆర్ తరపు వర్గం, చట్టప్రకారం వ్యక్తి ఎక్కడ నివసిస్తే అక్కడికే వచ్చి విచారించాలని, ఫాంహౌస్ కూడా తన నివాసమేనని వాదిస్తోంది.

## మున్సిపల్ ఎన్నికల వరకూ ఆగేది లేదు!

మున్సిపల్ ఎన్నికల తర్వాత ప్రశ్నించాలని కేసీఆర్ విజ్ఞప్తిని నిరాకరించింది. ఒక్క రోజు వ్యవధిలోనే విచారణ చేయాలని ఆదివారాన్ని ముహూర్తంగా ఖరారు చేసింది. సిట్ అత్యవసరంగా నోటీసులు జారీ చేయడం వెనుక ప్రధానంగా దర్యాప్తులో జాప్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యం కనిపిస్తోంది. ఫిబ్రవరి 14 వరకూ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సుదీర్ఘంగా ఉంటుందని, అప్పటివరకు వేచి చూస్తే సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరిగి కేసు దారి తప్పే ప్రమాదం ఉందని సిట్ భావిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నిందితుల నుంచి సేకరించిన కీలక సమాచారం ఆధారంగా విచారణను వేగంగా ముగించాలని అధికారులు నిర్ణయించారు. అందుకే కేసీఆర్ కోరినట్లుగా ఎన్నికలు ముగిసే వరకు కాకుండా, కేవలం ఒక్క రోజు వెసులుబాటు ఇచ్చి మరీ ఫిబ్రవరి 1నే విచారణకు హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చారు.

## తొలిసారిగా నేరుగా విచారణకు రంగం సిద్ధం

ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రారంభమైనప్పటి నుండి అనేక మంది పోలీసు ఉన్నతాధికారులు జైలుకు వెళ్లారు. మరికొందరు కీలక సాక్షులుగా మారారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ఈ ఆపరేషన్ వెనుక ఉన్న ఉన్నతాధికారులు కేవలం కేసీఆర్ ఆదేశాలతోనే పనిచేశారా? లేదా ఈ డేటా వినియోగం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఏమున్నాయి? అన్న కోణంలో సిట్ ఆయన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. ఇప్పటికే అరెస్టయిన అధికారులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే ఈ నోటీసులు జారీ అయినట్లు సమాచారం. కేసీఆర్‌కు నోటీసులు అందడంతో బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తమయ్యాయి. ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులని, కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి నోటీసులు ఇస్తున్నారని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

# షాపింగ్ మాల్‌లో చోరీకి యత్నం

ఆదిలాబాద్, : ఆదిలాబాద్ నడిబొడ్డున ఉన్న వసుంధర షాపింగ్ మాల్‌లో రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నించారు. చెట్టుపైకి ఎక్కి పైకప్పు రేకులు తొలగించి లోపలికి చొరబడ్డారు. సీసీ కెమెరాల తీగలను తొలగించి క్యాష్ కౌంటర్లను వెతికారు. అయితే, ఎలాంటి నగదు చోరీకి గురికాలేదని మాల్ యాజమాన్యం తెలిపింది. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.సునీల్ కుమార్, ఎస్సై అశోక్, క్లూస్ టీం ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

# జగదీష్ అగర్వాల్ 47వ డివిజన్ నుండి నామినేషన్ దాఖలు

బోథ్, : తెలంగాణ స్టేట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫౌండర్, బిజెపి పార్టీ మాజీ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, హిందూ ధర్మ వేదిక కర్తా జగదీష్ అగర్వాల్ ఆదిలాబాద్ లోని 47వ వార్డు నుండి నామినేషన్ దాఖలు చేశారు. గతంలో రిజర్వేషన్ల కారణంగా పోటీ చేయలేకపోయిన ఆయన, ఈసారి జనరల్ స్థానం ఉండటంతో పోటీకి సిద్ధమయ్యారు. హిందూ ధర్మ వేదిక మద్దతుతో గెలుపొందాలని ఆయన కోరారు.

# డేంజర్‌జోన్‌లో హైదరాబాద్

విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళు తున్నామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం

మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆయనకు జాతర ప్రాశస్త్యాన్ని వివరించారు. వీరితో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు కొండా సురేఖ, భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం అమ్మవార్లను దర్శించుకున్నారు. అయితే, గురువారం రాత్రి జాతర ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆగ్రహానికి గురైన కొందరు భక్తులు, అక్కడే ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు అద్దాలను, సమీపంలోని దుకాణాలను ధ్వంసం చేశారు. ఈ నెల 28న ప్రారంభమైన ఈ జాతర 31న ముగియనుంది. జాతరకు వీఐపీలు, వీవీఐపీలు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఐజీ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో 25 మంది ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అయితే, పోలీసులు వీవీఐపీలు, వారి కుటుంబాల సేవకే పరిమితమై సామాన్య భక్తుల రద్దీని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# హార్వార్డ్‌లో నాయకత్వంపై శిక్షణ పూర్తి

చేశారు.

## అంతర్జాతీయ వేదికపై అభ్యాసం

ఈ ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా 20 దేశాలకు చెందిన సుమారు 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడి అసాధారణమైన అధ్యాపకులు, ఫ్యాకల్టీ నుండి మాత్రమే కాకుండా, వివిధ దేశాల నుండి వచ్చిన సహచర విద్యార్థుల నుండి కూడా నాయకత్వ లక్షణాలు, ప్రపంచ రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన మెలకువలను నేర్చుకున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. వివిధ రంగాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులతో భేటీ కావడం ద్వారా కొత్త దృక్పథం లభించిందని ఆయన పేర్కొన్నారు.

## ప్రతికూల వాతావరణంలోనూ పట్టుదల

ముఖ్యమంత్రి ఈ శిక్షణను అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల మధ్య పూర్తి చేశారు. ఆయన అక్కడ ఉన్న సమయంలో అమెరికాను భారీ మంచు తుఫాను వణికించింది. ఉష్ణోగ్రతలు గడ్డకట్టే స్థాయి కంటే చాలా తక్కువగా పడిపోవడమే కాకుండా, సుమారు 3 అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అత్యంత చల్లని గాలులు వీస్తున్నప్పటికీ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా రేవంత్ రెడ్డి తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి, విజయవంతంగా పూర్తి చేశారు.

## నాయకత్వ పటిమకు కొత్త మెరుగులు

రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే రేవంత్ రెడ్డి, తన నాయకత్వ పటిమను మరింత మెరుగుపరుచుకోవడానికి ఈ కోర్సును ఎంచుకున్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, వ్యూహాత్మక నిర్ణయాలు ఎలా తీసుకోవాలి అనే అంశాలపై హార్వర్డ్ వంటి సంస్థలో శిక్షణ పొందడం తెలంగాణ పాలనలో కొత్త మార్పులకు సంకేతంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి చదివిన వివిధ దేశాల ప్రతినిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రగతిని కూడా చర్చించే అవకాశం లభించింది.

## రేవంత్ సంతోషం

"చాలా సంతోషంగా ఉంది, ఈ ఘనతను వినమ్రంగా స్వీకరిస్తున్నాను" అంటూ రేవంత్ రెడ్డి తన అనుభవాన్ని పంచుకున్నారు. ప్రపంచ స్థాయి విద్యా సంస్థలో నేర్చుకున్న ఈ పాఠాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలందించడంలో తనకు ఎంతగానో తోడ్పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన హార్వర్డ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు మరియు పార్టీ శ్రేణుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి

# పురపాలక పరీక్ష

- మూడు పురపాలక సంఘాలు చేజారితే ఇన్చార్జి మార్పు తథ్యం
- ఎన్నికల ఇంచార్జ్ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియామకం
- పురపాలక పోరుని ఛాలెంజ్ గా తీసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ
- అభ్యర్థుల ఎంపికలోనూ పారదర్శకత
- పురపాలక సంఘం చైర్మన్ పదవి కైవసమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యాచరణ



**పురపాలక సంఘం ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించిన కాంగ్రెస్ అదే ఊపులో పురపాలక సంఘం ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలనే దిశగా అడుగులు వేస్తుంది.**

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి పురపాలక సంఘం ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. పురపాలక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ మంగళవారం సాయంత్రం రానే వచ్చింది. పార్టీ నాయకులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసింది. వర్గ పోరు వీడి పురపాలక సంఘాలను కైవసం చేసుకోవాలని అధిష్టానం వార్నింగ్ ఇచ్చింది. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకుని అన్ని పురపాలక సంఘాలను దక్కించుకోవాలని అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అధిస్థానం ఆదేశాలు ఎక్కడైనా పాటించక ఫలితాలు తారుమారైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఇందులో మినహాయింపు ఉండబోదనే హెచ్చరిక అధిస్థానం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి పురపాలక సంఘాల చైర్మెన్ గెలుపు కోసం ఎన్నికల ఇంచార్జ్ గా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భాధ్యతలు అప్పగిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.

### అనుకున్న ఫలితాలు రాకుంటే ఇంచార్డు పోస్ట్ ఊస్టింగ్ :

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి పురపాలక సంఘంల పార్టీ నిలబెట్టిన వ్యక్తులను ఛైర్మెన్ లుగా గెలిపించాలని అధిష్టానం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. బాధ్యతలు అప్పజెప్పిన స్థానంలో ఆశించిన ఫలితాలు రాకపోతే ఇంచార్డు పోస్ట్ ఊస్టింగ్ అని ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తుంది. పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలపై ఇంచార్జుల భవితవ్యం ఆధారపడి ఉంది. అధిష్టానం ఆదేశాల మేరకు ఫలితాలు సానుకూలంగా రానిపక్షంలో ఇంచార్జుల పోస్టింగ్ ఊడిపోనుంది. ఇతర జిల్లాలో గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలు రాని ఇంచార్జులకు కాంగ్రెస్ అధిష్టానం హెచ్చరికలు జారీ చేసింది. అధికారంలో ఉండి కూడా సర్పంచ్ మెజార్టీ స్థానాలు గెలుచుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సారి పార్టీ గుర్తులపై జరిగే పురపాలక సంఘం ఎన్నికల్లో అన్ని మూడు పురపాలక సంఘాలను హస్తగతం చేసుకోవాలని అధిష్టానం ఆదేశించింది. ఇందులో భాగంగా ఇంచార్డులకు కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మూడు పురపాలక సంఘ కార్యాలయాలు ఉన్నాయి. పై మూడు పురపాలక సంఘాలకు తొలిసారి ఎన్నికలు జరగనున్నాయి. ఈ పురపాలక సంఘం పరిధిలోని ఇంచార్జులు ఏ పరిస్థితిలో అయినా కాంగ్రెస్ జెండా ఎగిరేసేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఎన్నికల ఫలితాలను ఇంచార్జుల పనితీరుకు ప్రామాణికంగా అధిస్థానం పరిగణించనుంది. దీంతో ఇప్పటి నుంచే నియోజకవర్గ ఇంచార్జ్ లు అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారము ఇతర వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

### జిల్లాకు ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :

పురపాలక సంఘం ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అత్యంత సీరియస్ గా తీసుకుంది. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. అభ్యర్థులను ఎంపిక చేసే ముందు ప్రతి ఒక్కరు పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. వీటన్నిటిని ప్రత్యేక కమిటీ పరిశీలన చేసి స్థానిక ఇన్చార్జితో పూర్తిస్థాయిలో వాస్తవ పరిస్థితులను చర్చించి అభ్యర్థుల ఎంపికను పూర్తి చేస్తారు. గెలిచే వారికి మాత్రమే టికెట్లను ఇవ్వడం అనేది అధిష్టానం ప్రధానంగా నిర్ణయం తీసుకుంది. అభ్యర్థులను గెలిపించుకోవడానికి నాయకులను, కార్యకర్తలను వీరందరినీ సమన్వయం చేయడంతో పాటు ఎన్నికలను పూర్తిగా నిర్వర్తించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఇంచార్జుగా కేటాయిస్తూ పీసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ పురపాలక సంఘం ఎన్నికలకు ఇన్చార్జి మంత్రి కేటాయింపు జరగడంతో ఇక రాజకీయం వేడెక్కనుంది. ఇన్చార్జ్ మంత్రి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పురపాలక సంఘం ఎన్నికల్లో అధిష్టానం ఆదేశాల మేరకు ముందుకు సాగనుంది. పక్కా ప్రణాళికబద్ధంగా బీజేపీ, బీఆర్ఎస్ లను టార్గెట్ చేసి పురపాలక సంఘాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. పటిష్టమైన పార్టీ యంత్రాంగం ఉండడంతో కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ఎంత మేర సఫలం అవుతాయి అనేది చూడాల్సిందే.

## రాజకీయ నాయకుల అండదండలతో

# అక్రమ నిర్మాణాలు

- దాదాపు 60 గజాల స్థలంలో 5 అంతస్తుల అక్రమ నిర్మాణం
- నోటీసులు కూడా ఇవ్వకుండా అవినీతికి పాల్పడుతున్న అధికారులు
- మలక్ పేట డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర




**మలక్ పేట(ప్రశ్న న్యూస్)** అవినీతికి కొదవలేదు అక్రమ నిర్మాణాలు చేయించడంలో తగ్గేదే లేదు అన్నట్లుగా మారింది మలక్ పేట నియోజకవర్గ పరిస్థితి. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి దాదాపు 50 గజాలు దాటిన స్థలాలలో 5 అంతస్తుల అక్రమ నిర్మాణాలు చేయడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది దానికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని తెలియనట్లు వ్యవహరించడంతో అక్రమ నిర్మాణ దారులు గతమకు హద్దు వాదుపు లేదని కొంతమంది రౌడీ యువకులను అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు చేయించడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అక్రమ నిర్మాణాల వద్ద ఎవరైనా ఫోటోలు తీసిన, ఫిర్యాదులు చేసిన రౌడీ ముక్కలతో దాడులు చేయించడం ఇక్కడ పరిపాటిగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మలక్ పేట్ సర్కిల్ అక్బర్ బాగ్ డివిజన్ లో పాల్టన్ గ్రౌండ్ ఎదురుగా ఇంచు మించు 60 గజాల స్థలంలో 5 అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతుందని ఈ విషయమై డిప్యూటీ కమిషనర్ కు ఎన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులతో సెటిల్మెంట్ చేసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా దాదాపు నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు విమర్శిస్తున్నారు ఇంత చిన్న స్థలములో నిబంధనలకు తిరుత్తంగా ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టి కి తీసుకోని పోయిన అసలు పట్టించుకోలేదు. ఇప్పుడు 50% పని పూర్తయిన జిహెచ్ఎంసి డూప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, చైన్ మెన్ జిహెచ్ఎంసి అధికారులకు ఈ ఇల్లీగల్ బిల్డింగ్ కనిపించడం లేదా అని అక్బర్ బాగ్ ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నే బాధ్యత వహించాలని ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న డిప్యూటీ కమిషనర్, ఏసీపీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్బర్ బాగ్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## మహిళా శక్తితో మున్సిపల్ బరిలో జనసేన

- ముగ్గురు మహిళల నామినేషన్లతో రాజకీయాల్లో కొత్త ఊపిరి




భీంగల్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో జనసేన పార్టీ మహిళా సాధికారతకు మరోసారి బలమైన స్వరం ఇచ్చింది. పార్టీ ఆశయాలకు అనుగుణంగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ, ముగ్గురు మహిళా అభ్యర్థులు జనసేన తరఫున నామినేషన్లు దాఖలు చేసి రాజకీయ వేదికపై ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.ప్రజల సమస్యలపై పోరాడేందుకు, తమ తమ వార్డులను అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో బరిలోకి దిగిన అభ్యర్థుల్లో 1వ వార్డు - విశ్వనాథం సుమలత,4వ వార్డు - బాచల్వార్ మాధవి,5వ వార్డు -ఆకుల సరిత బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ బాల్కొండ కో-ఆర్డినేటర్ శివసారి ఫణింద్ర మాట్లాడుతూ-సమాజంలో మహిళలకు నిర్ణయాత్మక పాత్ర కల్పించడమే జనసేన లక్ష్యమని, మహిళల నాయకత్వంతోనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అలాగే జనసేన భీంగల్ మండల కో-ఆర్డినేటర్ డా. శ్రీకాంత్ రామావత్, నాయకుడు ధమా నవీన్ మహిళా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ-వార్డు అభివృద్ధే లక్ష్యంగా జనసేన ముందుకు సాగుతుందని తెలిపారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జనసైనికులు, మహిళలు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి తమ మద్దతును ప్రకటించారు. "మార్పు కోసం జనసేన - మన ఓటు గాజు గ్లాసుకే" అనే నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది.

## సమ్మక్క-సారలమ్మ సేవలో ఏనుగుల కనుకయ్య కుటుంబం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కరీంనగర్‌లోని రేకుర్తిలో నిర్వహిస్తున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వన దేవతలైన సమ్మక్క--సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా జాతరలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. జాతర వాతావరణం భక్తులతో సందడిగా మారగా, సంప్రదాయ ఆచారాలతో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, వన దేవతల కృపకు పాత్రులయ్యారు.

## గద్దెలపై కొలువుదీరిన వనదేవతలు - జనసంద్రంమైన మేడారం

- జై సమ్మక్క అనే నినాదంతో హోరెత్తిన మేడారం
- శివసత్తుల పూనకాలతో సందడిగా మారిన గద్దెల ప్రాంగణాల
- నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు
- భక్తులు పోటెత్తడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్





మేడారం (ప్రశ్న న్యూస్) ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రాచుర్యం పొందిన మేడారం మహ జాతరలో ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు లు గద్దెలపై కొలువై భక్తులకు సంపూర్ణ దర్శనమిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరకు ఎంతో విశిష్టత ఉంది. నలుగురు వన దేవతలు ఒకే చోట గద్దెలపై కొలువుదీరి మూడు రోజులపాటు భక్తుల పూజలందుకుంటారు. ఈ సందర్భంలో భక్తులు వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకునే సంప్రదాయం



కొనసాగుతోంది. నలుగురు వనదేవతలు గద్దెలపై కొలువుదీరి ఉండడంతో ఈ ప్రాంతమంతా జనసంద్రంగా మారిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. జంపన్న వాగు నుండి సమ్మక్క, సారలమ్మ గద్దెల వరకు జనసంద్రంగా మారిపోయింది. కొత్తగా నిర్మించిన క్యూ కాంప్లెక్స్ లోని క్యూలైన్లు పూర్తిగా భక్తులతో నిండిపోయి బయట కిలోమీటర్ల మేర లైన్లలో భక్తులు అమ్మల దర్శనం కోసం బారులు తీరి వేచిఉన్నారు. ఒకవైపు జై సమ్మక్క, జై సారలమ్మ అనే భక్తుల నినాదాలు, మరోవైపు శివసత్తుల పూనకాలతో మేడారం హోరెత్తుతుంది. రాష్ట్ర నలుమూలల నుండి భారీగా భక్తులు తరలివస్తుండడంతో గంటగంటకు భక్తుల తాకిడి పెరుగుతుండడంతో దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతుంది. భక్తుల తాకిడికి అనుగుణంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో అమ్మల దర్శనం ప్రశాంతంగా జరుగుతుందని భక్తులు సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు.

# డ్రైనేజ్ సమస్యతో నరకయాతన

## - పట్టించుకోని మేడ్చల్ జిహెచ్ఎంసి అధికారులు





**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మురుగు నీటిలో బతుకులు.. దుర్వాసనతో నరకయాతన పడుతున్న ఆర్టీసీ కాలనీ వాసులు వాసనతో ఊపిరాడని పరిస్థితి... గత నెలరోజులుగా డ్రైనేజ్ లీకై మురికి నీరు బయటకు వస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల రోడ్లపై మురుగు నీరు చేరడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆర్టీసీ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మేడ్చల్ పట్టణ పరిధిలోని ఆర్టీసీ కాలనీ-1, రోడ్డు నెంబర్--2లో గత నెల రోజులుగా డ్రైనేజ్ లీక్ అవుతూ తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీ అంతటా మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డ్రైనేజ్ నీరు రోడ్డుపైకి పొర్లడంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి, చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుండా వెళ్లే ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఇక మేడ్చల్ మున్సిపాలిటీ జీహెచ్ఎంసీలో విలీనం అయినప్పటి నుంచి ఈ కాలనీ సమస్యలపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులుడ్రైనేజ్ మరమ్మత్తులు చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉంది స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజ్ లీకను సరిచేసి ప్రజలను ఇబ్బందుల నుంచి విముక్తి చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# రూ. 2 లక్షల పట్టివేత

## - రావల్ కోల్ లో తనిఖీల్లో డబ్బు పట్టివేత సీజ్
## - ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా రావల్ కోల్ లో తనిఖీల్లో రూ. 2 లక్షల నగదు దొరికిందని కమిషనర్ స్వామి నాయక్ తెలిపారు. ఈ నగదును సీజ్ చేశామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్? సందర్భంగా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. కార్లు, ట్రాలీలు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా డబిల్పూర్ గ్రామం వద్ద పికటింగులను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

# ఇందూరు బీజేపీ చేరికలు



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** ఈరోజు 51 డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలకిషన్ ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో బీజేపీ లో పలువురు చేరారు.ఈ సందర్భంగా దేశ ప్రధాని సంక్షేమ పథకాలు ఆకర్షితులైన నేను భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగిందని బాలకిషన్ తెలిపారు.జరగబోయే ఇందురు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు భారతీయ జనతా పార్టీ గెలుచుకోవడమే కాకుండా మన ఇందూరు మన మేయర్ అనే నినాదం తో ముందుకు వెళుతూ భారతీయ జనతా పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషిస్తానని తెలిపారు. ఎంపీ అరవింద్ ధర్మపురి ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా జిల్లా అధ్యక్షుడు దినేష్ అడుగుజాడల్లో పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, పిల్లి శ్రీకాంత్, ముందడ పవన్, హరీష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. ?

# సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ అభ్యర్థులు ఆకుల పాపన్న, అరుణ నామినేషన్



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులు 7వ డివిజన్ నుండి ఆకుల పాపయ్య,24 వ డివిజన్ నుండి ఆకుల అరుణ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే పార్టీ అని , గతంలో మా పార్టీ నుండి రెండు పర్యాయాలు గెలిచి అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని, 7,24 డివిజన్ అభివృద్ధితో పాటు నగరంలో ఉన్న అనేక సమస్యలపై మున్సిపాలిటీ పాలకవర్గంలో ప్రశ్నించే గొంతుకగా నిలిచామని,నేడు 7 మరియు 24 వ డివిజన్ లలో రోడ్లు ,డ్రైనేజీ, వీధి లైట్లు , అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గతంలో గెలిచిన కార్పొరేటర్లు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా గాలికి వదిలేసారని, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటామని , 7వ డివిజన్ ,24 వ డివిజన్ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి నిజామాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గంలో ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య,నిజామాబాద్ నగర సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యం.శివకుమార్, జి.రమేష్ ,మోహన్,పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , కాలనీ వాదుల ఆకుల సత్య నారాయణ , సంతోష్,కొట్టే గంగాధర్,టేక్మల్ లక్ష్మణ్, ఆకుల నర్సన్న ,స్వప్న, కన్నెక్క , జంగిడి నర్సన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన

# కేసీఆర్ పై బురదజల్లడం సహించం

## - కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు
## - బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు : ముద్దం రవీందర్ గౌడ్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నిలిపిన నాయకుడు కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ బోయినిపల్లి మండల సీనియర్ నాయకులు ముద్దం రవీందర్ గౌడ్ ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేసీఆర్పై అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు కావాలనే ఆరోపణలు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. రైతులు, పేదలు, అన్ని వర్గాల కోసం అహర్నిశలు పనిచేసిన నాయకుడిపై బురదజల్లడం సహించేది లేదన్నారు. కేసీఆర్ను టచ్ చేస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని,రాష్ట్ర ప్రజలే తగిన విధంగా గట్టిగా సమాధానం ఇస్తారని ముద్దం రవీందర్ గౌడ్ ప్రజా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### సమ్మక్క సారలమ్మలకు

# మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్**హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని జాగీరుపల్లి లో సమ్మక్క సారలమ్మ అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకకున్నారు.

# ఖరీదయిన భూమిని ధారాదత్తం చేస్తున్నారు

**వైకాపా** విశాఖపట్నం గతంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై రాద్ధాంతం చేసిన చంద్రబాబు, ప్రస్తుతం "చంద్రబాబు టైటిలింగ్ యాక్ట్" ద్వారా బంధువులకు, తన బినామీలకు 99 పైసలకే ప్రభుత్వ భూములు కట్టబెడుతున్నారని మాజీ మంత్రి, వైసీపినేత గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటే అప్పట్లో రాద్ధాంతం చేశారు.. ఇప్పుడు చంద్రబాబు టైట్లింగ్ యాక్ట్ వచ్చింది. చంద్రబాబుకు కావాల్సిన వారికి, బంధువులకు ఎంత చెబితే అంత ప్రభుత్వ భూమిని ఇచ్చేడయమే ఈ చంద్రబాబు టైట్లింగ్ యాక్ట్ అని అన్నారు మాజీ మంత్రి, వైసీపినేత గుడివాడ అమర్నాథ్. విశాఖపట్నం లాంటి నగరంలోని ఖరీదైన భూమిని ధారాదత్తం చేసే కార్యక్రమం జరుగుతోంది. దీన్ని వైయస్ఆర్సీపీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.

# ఉత్సాహంగా బోట్ రేస్ పోటీలు

**విశాఖపట్నం** విశాఖ ఉత్సవ్ లో భాగంగా నిర్వహించిన బోట్ రేస్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. మంగమారిపేట వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. సమీప గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరి చారు.నాన్ మెకనైజ్డ్ బోట్ల రేస్ చిప్పాడ ఉప్పుగల్లి తీరం నుంచి ప్రారంభమై భీమిలి జోనల్ కార్యా లయం సాగింది.రెండు విభాగాల నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈ నెల 31వ తేదీన ఆర్కే బీచ్ ప్రధాన వేదిక వద్ద జరిగే ముగింపు వేడుక ల్లో బహుమతులు అందజేయను న్నారు. ఇదిలా ఉండగా పడవ పోటీలను వీక్షించేందుకు భీమిలి తీరంలో జనం పోటెత్తారు. మత్స్య శాఖ, టూరిజం, క్రీడా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఎందుకు తొలగించారో బహిరంగంగా ప్రదర్శించాల్సిందే

న్యూఢిల్లీ : తమిళనాడులో ఓటర్ల జాబితాల నుంచి ఎందుకు తొలగించారో ప్రతి వార్డులోనూ బహిరంగంగా ప్రదర్శించాలని ఎన్నికల కమిషన్ను సుప్రీంకోర్టు ఆదేశించింది. తొలగించడానికి కారణాలను కూడా వివరించాలని పేర్కొంది. పేర్లు తొలగించబడిన వ్యక్తులు తమకు సంబంధించిన పత్రాలను లేదా అభ్యంతరాలను బూత్స్థాయి ఏజెంట్ (బిఎల్ఏ)వంటి అధీకృత ప్రతినిధుల ద్వారా అందజేసేందుకు కూడా బెంచ్ అనుమతించింది. బాధితులను విచారించేందుకు వారి అభ్యంతరాలను, పత్రాలను పరిశీలించేందుకు తగినంతమంది సిబ్బందిని ఎన్నికల కమిషన్కు కేటాయించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. డిఎంకె తరపున ఆ పార్టీ నేత ఆర్ఎస్ భారతి దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోరుమాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కోటీ 70లక్షల మంది ఓటర్లకు ఎన్నికల నమోదు అధికారులు నోటీసులు జారీ చేశారని పిటిషనర్లు తెలిపారు. ఎస్ఐఆర్ అవసరమని చూపించడానికి ఎన్నికల సంఘం డేటా ఇచ్చినట్లుగా ఉందని పేర్కొన్నారు. తండ్రీ బిడ్డల పేర్లు మ్యాచ్ అవడం లేదని, తల్లిదండ్రుల వయసు 50ఏళ్లు అంతకంటే ఎక్కువ తేడా వుందని, తల్లీబిడ్డలకు పొంతన కుదరడం లేదని వంటి అనేక వ్యత్యాసాలను ఇసి చూపించింది. ఒకవేళ గ్రాండ్పేరెంట్స్ వయసు తేడా 40 ఏళ్ల కన్నా తక్కువున్నా కూడా నోటీసులు పంపింది. ఆరుగురికంటే సంతానం ఎక్కువగా ఉన్న వారికి కూడా ఇసి నోటీసులు జారీ చేసింది. తమిళనాడులో ఎస్ఐఆర్పై అభ్యంతరాలు, తేడాలకు సంబంధించి పిటిషన్లు దాఖలు చేసే గడువు శుక్రవారంతో ముగుస్తుండటం గమనార్హం.

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను

# సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ చివరి రోజైన శు క్రవారం నాడు కలెక్టర్ ఇలా త్రిపాఠి విస్తృతంగా పర్యటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని బడా బజార్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ జోన్ ఆఫీసును సందర్శించి నామపత్రాల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. చివరి రోజున సాయంత్రం 5.00 గంటల లోపు వచ్చిన వారికి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అని గమనించారు. నామినేషన్లు అందించేందుకు స్వీకరణ కేంద్రం ఆవరణలో నిరీక్షిస్తున్న వారికి అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి, తాగునీరు వంటి వసతులు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు సమర్పించిన వారి వివరాలను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

### అనుమానాస్పద లావాదేవీలపై

# గట్టి నిఘా

## - ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ
## - జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు కిషన్ పమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఏం.సి.సి., ఎం.సి.ఎం.సి. నోడల్ అధికారులు, ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు లు కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు తదితరాలను అక్రమంగా పంపిణీ చేయకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు.అనుమానాస్పద లావాదేవీలు, బల్క్గా సరఫరా అవుతున్న వస్తువులు, నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యయ నియంత్రణలో భాగంగా ఆయా బృందాలు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు.ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను పకడ్బందీగా అమలు చేయాలని, ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అధికారులు సమిష్టిగా పని చేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ ఫర్ ఎక్స్ పెండిచర్ ఆనంద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బొద్దుల కృష్ణ

**- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చొరవతో 29వ వార్డ్ అభివృద్ధి - కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుల కృష్ణ**






**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ మున్సిపల్ 29వ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొద్దుల కృష్ణ నామినేషన్ వేయడం జరిగింది మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆధ్వరంలో 29వ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అందువలన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బొద్దుల కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే అభివృద్ధి పనులు సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు తదుపరి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా 29వ కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడినుండి రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ రెండు లక్షల లోపు రుణమాఫీ విజయవంతంగా పూర్తి చేసింది రైతులకు రుణ విముక్తి కల్పించింది దేశంలో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ప్రభుత్వంగా నిలిచింది, గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేక చేతులెత్తేసింది ప్రజా ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యు త్, కనీసం మద్దతు ధర, బోనస్ చెల్లింపులు, రైతు బీమా వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి వెన్ను దన్నుగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుల కృష్ణ తెలిపారు సన్న బియ్యంతో పేదల కడుపు నింపుతూ దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం చరితాత్మక నిర్ణయం తీసుకుంది పేదలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది రాష్ట్రంలోని నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు చెక్కు పెట్టింది దొడ్డు బియ్యం దళారుల దందాకు కూడా అడ్డుకట్ట పడింది పేదలకు సన్న బియ్యం అందుతుండగా పథకానికి మంచి స్పందన వస్తుందని మెదక్ కౌన్సిలర్ 29వ అభ్యర్థి బొద్దుల కృష్ణ తెలిపారు. పేదల జీవితాల్లో ఇందిరమ్మ ఇంటి వెలుగులుసొంత గూడు కోసం తపించని వారు ఉండరు ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల, అది నేర వేరితే పేదవాని ఇంట్ల పండగే కానీ దురదృష్టవశాత్తు గత పదేళ్ల కాలంలో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయింది, రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు సమకూర్చుతామని ఎన్నికల ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ పేదల సొంతింటి కలను నెరవేర్చి , వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు2025 జనవరి నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా రేషన్ కార్డులను జారీ ప్రక్రియ ప్రారంభించింది, దీంతోపాటుగా రేషన్ కార్డు లోని అదనంగా కొత్తగా పేర్లను చేర్చుకునే అవకాశం కూడా కల్పించింది 2025 జనవరి 26 నుంచి నవంబర్ 26 వరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది ప్రస్తుతం ఉన్న కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడంతో పాటు కొత్తగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులను జారి చేయడం జరిగిందని 29వ కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుల కృష్ణ తెలిపారు, 500 రూపాయలకే గ్యాస్ సరఫరా మహాలక్ష్మి పథకం కింద అందజేస్తున్న మరో పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం మహిళలు వంట చేసేటప్పుడు వారి ఆరోగ్య భద్రతకు పొగలేని పొయ్యి ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 27 నుంచి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే పథకాన్ని ప్రారంభించిందని కౌన్సిలర్ అభ్యర్థి బొద్దుల కృష్ణ తెలిపారు మెదక్ జిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆధునిక వాస్తవిక కల్పన నవల ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్





**పటాన్‌చెరు( ప్రశ్న న్యూస్)** భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లూనుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ, భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు. సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు. మలయాళ సాహిత్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి. అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశుభ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో విశ్లేషించారు. తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## జాతిపితకు ఘన నివాళులు

# అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్)** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుడు అరెస్ట్



**హైదరాబాద్ ..**ఉప్పల్ పిఎస్ పరిధి బీరప్పగడ్డలో అంజలి ఫార్మసీ అండ్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పై ఉప్పల్ జోన్ ఎస్ఓటి పోలీసులు దాడి జరిపారు. నకిలీ డాక్టర్ బానోతు శ్రీను, ఫార్మసీ సర్టిఫికెట్ లేని మెడికల్ షాప్ నిర్వాహకుడు మదరపు కరుణాకర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసారు. బీపీ ఆపరేటర్, సెథాస్కోప్, క్లినిక్ కు సంబంధించిన వస్తువులు, మెడికల్ షాప్ వస్తువులు, 4 గర్భ నిరోధక మాత్రల కిట్స్, ఇతర మెడిసిన్స్, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న పరికరాలు, వస్తులువు, ఉప్పల్ పోలీసులకు ఉప్పల్ జోన్ ఎస్ ఓటి పోలీసులు అప్పగించారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

## వెంకటాపూర్ గ్రామంలో

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**- గ్రామ సర్పంచ్ కన్నబోయిన సుజాత**




**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సూరారం మల్లారెడ్డి ఆస్పటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కన్నబోయిన సుజాత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సూరారం మల్లారెడ్డి హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి వెంకటాపురం గ్రామానికి వచ్చేసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజలుఏ సమస్య ఉన్న గాని కంటి వైద్యం శిబిరం, తలనొప్పి, మెడ నొప్పి, దగ్గర చూపు, దూరపు చూపు, ఇతర కంటి పరీక్షలు చేయబడుతుందని వారు తెలిపారు కంటి పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు మరియు అతి తక్కువ ధరలకే కంటి అద్దాలను అందించడం జరుగుతుందని, తెలిపారు ఉచిత కంటి పరీక్షల్లో అవసరమైన కంటి ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఉప సర్పంచ్ పెద్దల సత్యం డాక్టర్ యశ్వంత్ సాయి మేఘన, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంధ్య, ఎండి మహమ్మద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆదర్శాల ఆచరణే నిజమైన నివాళి

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ : కోరెపు నరేష్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి (అమరవీరుల సంస్మరణ దినం) సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బోయినిపల్లి మండల నాయకులు, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోరెపు నరేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---అహింస, సత్యం అనే మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. గాంధీజీ చూపిన ఆదర్శాలను జీవితంలో ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

# అబాకస్ పోటీ పరీక్షలో శ్రీ సాయి బాలాజీ హోమ్స్ విద్యార్థుల ప్రతిభ




బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రస్థాయి అబాకస్ పోటీ పరీక్షలలో శ్రీ సాయి బాలాజీ హోమ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. శ్రీగాయిత్రి హైస్కూల్ ఆర్ సి ఐ రోడ్డులో ఉన్న శ్రీ గాయత్రి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అబాకస్ పోటీ పరీక్షల్లో తమ ఉత్తమ ప్రతిభ




కౌశలాన్ని ప్రదర్శించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకోగా శుక్రవారం నాడు సికింద్రాబాద్ లోని హరిహరకళా భవన్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో బడంగ్ పేట్ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ హోమ్స్ పేస్ 2 రోడ్ నంబర్ 9 చెందిన చిన్నారులు శర్మధ, కరుణకర్ లు అబాకస్ చాంపియన్ షిప్ అవార్డులలో ద్వితీయ బహుమతిని అందుకున్నారని ప్రముఖ వేధ పండితులు శ్రీ రాంశర్మ తెలిపారు.

# సత్యం - అహింసతో దేశానికి స్వాతంత్ర్యం

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య ఘన నివాళులర్పించారు. అహింస, సత్య మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. గాంధీ ఆదర్శాలను ఆచరించడమే నిజమైన నివాళి అని పేర్కొంటూ, 'అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు.




# అఘాయిత్యాలను చూస్తుంటే సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది

దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న అమానవీయ ఘటన యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆరేళ్ల పసిప్రాయం అని కూడా చూడకుండా ముగ్గురు మైనర్ బాలురు ఆ చిన్నారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ ఘటనపై పౌర సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన చోటే చిన్నారులకు నరకం ఎదురవ్వడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.? తాజాగా ఈ ఘటనపై బాలీవుడ్ నటి భూమి ఫెడ్నెకర్ సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన ఆవేదనను వెల్లడిస్తూ.. నేరస్థులకు చట్టాలన్నా, సమాజమన్నా భయం లేకుండా పోతోందని మండిపడ్డారు. పసి ప్రాణాలకు కనీస రక్షణ కల్పించడంలో మనం ఘోరంగా విఫలమవుతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 10 నుంచి 14 ఏళ్లలోపు వయసున్న బాలురు ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం మన విద్యా వ్యవస్థ, పెంపకం ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఫైర్ అయింది.

ముఖ్యంగా దేశంలో వీధి కుక్కల సమస్యలపై గంటలు తరబడి చర్చలు జరుపుతున్న జనాలు.. అంతకంటూ క్రూరంగా ప్రవర్తించే మృగాల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించింది. అలాగే మూగజీవాలను శిక్షించడానికి చూపించే ఆసక్తి ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో ఎందుకు కనపించదు? అని అన్నది. ఈశాన్య ఢిల్లీలోని భజన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చిన్నారిని నిర్భందించి, నోట్లో గుడ్డలు కుక్కి హింసించడం అత్యంత దారుణం అని విమర్శించింది. మన చుట్టూ జరుగుతున్న ఇటువంటి అఘాయిత్యాలను చూస్తుంటే సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోందని ఆమె తన పోస్ట్‌లో పేర్కొంది. ఢిల్లీలో జరిగిన ఈ ఘాతుకం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. భూమి ఫెడ్నెకర్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో, నెటిజన్లు సైతం దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం చట్టాలు ఉంటే సరిపోదని, నేరస్థుల గుండెల్లో వణుకు పుట్టించేలా శిక్షలు ఉండాలని బాధితురాలి కుటుంబానికి అండగా పోస్టులు పెడుతున్నారు.

# నేను ఇప్పటికీ ఇండస్ట్రీలో దాని కోసమే ప్రయత్నిస్తాను



విలక్షణ నటనతో 'మక్కల్ సెల్వన్'గా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి కొత్త చిత్రం 'గాంధీ టాక్స్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా డబ్బు, వృత్తిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కిశోర్ బెలెకర్ దర్శకత్వంలో మూకీ చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా నేడు విడుదలైన నేపథ్యంలో, ఆయన తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరికీ డబ్బు చాలా ముఖ్యమని, అది ఆహారం లాంటి ప్రాథమిక అవసరమని ఆయన కుండబద్దలు కొట్టినట్లు తెలిపారు.?డబ్బుతో తనకున్న సంబంధం ఎప్పుడూ మారలేదని, ఇప్పటికీ దాని కోసమే కష్టపడుతున్నానని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. "మనం కష్టపడి పనిచేసి మంచి ఫలితాన్ని ఇస్తేనే ప్రజలు మనకు తగిన పారితోషికం ఇస్తారు. లేదంటే ఇవ్వరు" అని ఆయన నిజాయితీగా చెప్పారు. కేవలం సంపాదన కోసం మాత్రమే కాకుండా, పని పట్ల అంకితభావం ఉండాలని, అప్పుడే మనకు గుర్తింపుతో పాటు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఆనందాన్ని డబ్బుతో ముడిపెట్టడం సరికాదని ఈ సందర్భంగా విజయ్ సూచించారు. "పనులే మనకు అసలైన ఆనందాన్ని ఇస్తాయి, మనం పొరపాటుగా ఆ సంతోషాన్ని డబ్బుతో పోలుస్తున్నాం" అంటూ జీవిత సత్యాన్ని వివరించారు. అదితిరావు హైదరి, అరవింద్ సామి ప్రధాన పాత్రల్లో నటించిన 'గాంధీ టాక్స్' చిత్రంలో కేవలం హావభావాలతోనే మెప్పించిన విజయ్, తన మాటలతో కూడా ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# లింగ సమానత్వంపై నటి షాకింగ్ రియాక్షన్



బాలీవుడ్ స్టార్ నటి రాణి ముఖర్జీ యాక్షన్ థ్రిల్లర్ 'మర్దానీ-3' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అభిరాజ్ మీనావాలా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, బాలికల అపహరణ ముఠాపై శివాని పోరాటం చుట్టూ తిరుగుతుంది. ఇది యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన మర్దానీ ఫ్రాంచైజీకి మూడవ భాగంగా వచ్చింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ రాయ్‌గా నటించింది. ఈ మూవీ జనవరి 30న థియేటర్స్‌లోకి వచ్చింది. ఈనేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొన్న రాణి ముఖర్జీ పలు వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడింది. నిజజీవితంలో సమాజంలోని లింగ సమానత్వం గురించి మాట్లాడుతూ.. తండ్రి ప్రవర్తనే కొడుకు వ్యక్తిత్వాన్ని మలుస్తుందని చెప్పారు. ఇంట్లో తల్లిని తండ్రి గౌరవించకపోతే, అబ్బాయిలు బయట మహిళలను అలాగే చూస్తారని ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీస్తున్నాయి.? వివాదం ఎక్కడ మొదలైందంటే.. భార్యాభర్తల సంబంధం గురించి చెబుతూ, "భర్త భార్యపై అస్సలు గొంతు పెంచకూడదని, నిజానికి భార్యే భర్తపై అరిచి మాట్లాడాలి.. అప్పుడే అంతా బాగుంటుంది" అని రాణి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, తన భర్త ఆదిత్య చోప్రాను ఉద్దేశించి "ఇంట్లో ఆయన పరిస్థితి ఏంటో అడగకండి" అంటూ సరదాగా నవ్వేయడం గమనార్హం. "గౌరవం అనేది ఇంటి నుంచే మొదలవుతుంది. ఇంట్లో తల్లిని తండ్రి సరిగ్గా చూడకపోతే, బయట అమ్మాయిలను కూడా అలాగే చూడవచ్చని అబ్బాయిలు భావిస్తారు. కాబట్టి ఇంట్లో భార్యను గౌరవించే విషయంలో తండ్రులు బాధ్యతగా ఉండాలి. అప్పుడే సమాజంలో మహిళలకు దక్కాల్సిన హోదా ఏంటో అబ్బాయిలకు అర్థమవుతుంది" అని రాణి ముఖర్జీ పేర్కొన్నారు.

# కీర్తి అందుకే నన్ను వదిలేసింది



సీరియల్ నటి, బిగ్ బాస్ 6 కంటెస్టెంట్ కీర్తి భట్ తన ప్రియుడు కార్తీక్ తో బ్రేకప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ విషయంపై కార్తీక్ స్పందించారు. కీర్తి పోస్ట్ పెట్టిన తరవాత తనకు చాలా మంది ఫోన్ చేసి కీర్తిని వదిలేయవద్దని అడుగున్నారని చెప్పాడు. తను పెళ్లి చేసుకోవాలని అనుకున్నానని కానీ తనే విడిపోవాలని అనుకుందని చెప్పాడు. ఈ ఏడాది ఆమెను పెళ్లి చేసుకుని జీవితాన్ని పంచుకోవాలని తను, తన కుటుంబం కోరుకున్నామని అన్నాడు. తాను ఇంకా ఆర్థికంగా స్థిరపడలేదు అనే కారణం ఆమెకు నచ్చలేదని చెప్పాడు. డిసెంబర్ లోనే ఈ విషయం చెప్పి కీర్తి తన లైఫ్ తాను చూసుకుంటుందని అన్నాడు. ఎవరి జీవితం వాళ్లది కాబట్టి నిర్ణయం తీసుకునే హక్కు ఆమెకు కూడా ఉంటుందని కార్తీక్ చెప్పాడు. ఈ క్రమంలో ఆయన ఎమోషనల్ అయ్యాడు. ఇదిలా ఉంటే కొన్నేళ్లుగా కార్తీక్, కీర్తి రిలేషన్ షిప్ లో ఉన్నారు. కీర్తి బిగ్ బాస్ షోకు వచ్చిన సమయంలో తన ప్రియుడుగా కార్తీక్ ను పరిచయం చేసింది. 2023లోనే వీరిద్దూ నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. తరవాత అంతా వీరు పెళ్లి చేసుకుంటారని అనుకుంటే బ్రేకప్ ప్రకటన చేసి బిగ్ బాస్ బ్యూటీ అందరికీ షాక్ ఇచ్చింది.



# నేరుగా నా మనసును తాకింది..

బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కూతురు రాషా తడాని ఒకేసారి అటు నటిగా, ఇటు సింగర్‌గా ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తోంది. హిందీలో అభయ్ వర్మ హీరోగా నటిస్తున్న 'లైకీ లైకా' అనే రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ద్వారా హీరోయిన్‌గా బాలీవుడ్‌కు పరిచయం అవుతోంది. ఈ చిత్రంలోని 'చాప్ తిలక్' అనే పాటతో రాషా సింగింగ్ డెబ్యూ ఇచ్చింది. సౌరభ్ గుప్తా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ ఏడాది సమ్మర్ స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాషా పాటకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫిదా అవ్వడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ప్రభాస్ స్పందిస్తూ.. "రాషా, నీ సింగింగ్ డెబ్యూ అద్భుతంగా ఉంది. నీ గొంతు నేరుగా మనసును తాకింది" అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు.

అది చూసిన రాషా కూడా "ప్రభాస్ సార్.. ఎప్పటికీ మీకు కృతజ్ఞురాలిని" అంటూ తన సంతోషాన్ని పంచుకుంటూ రెడ్ హార్ట్ సింబల్, దండం పెట్టే ఎమోజీని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ రెండు పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు చర్చలు మొదలెట్టారు. రాషాకు పాటకు ఫిదా అయిన ప్రభాస్ తన తదుపరి ప్రాజెక్ట్‌లలో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉందంటూ నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. ?ఇక టాలీవుడ్‌లోనూ రాషా గ్రాండ్ ఎంట్రీకి సిద్ధమైంది. ఘట్టమనేని వారసుడు, మహేష్ బాబు మేనల్లుడు జయకృష్ణ సరసన 'శ్రీనివాస మంగాపురంలో' హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలను నెలకొల్పింది. అటు తెలుగు, ఇటు హిందీ సినిమాలతో పాటు సింగర్‌గానూ రాణిస్తున్న రాషా, అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగే సూచనలు కనిపిస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి రాషా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వకముందే.. తన పాపులారిటీని పెంచుకుంటోంది.

# ఉపాధ్యాయుల సమస్యలపై ఐక్య ఉద్యమానికి శ్రీకారం

**- పీఆర్టియుటీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి : సుంకరి భిక్షం గౌడ్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, వరదవెల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆలూరి ఆనందరావు ఉద్యోగ విరమణ మహోత్సవాన్ని పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి 35 ఉపాధ్యాయ సంఘాలను ఐక్యం చేసి ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు, పీఆర్సీ అమలులో జాప్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోరుతూ 2026 ఫిబ్రవరి 5న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మహమ్మద్, గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ మందాల వరుణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వల్లంపట్ల వజ్రమ్మ, పిఆర్టియుటిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, గౌరవ అధ్యక్షులు నీలి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఐలేని కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, రాష్ట్ర బాధ్యులు ముస్కు తిరుపతిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిప్ప యాదగిరి, మానవాడ శంకర్, చిట్నేని శ్రీకాంత్ రావు, యాద ప్రసాద్, దుబ్బాక ప్రభాకర్, దరిపల్లి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి రాజగౌడ్, ఆడెపు గోవర్ధన్, కోటగిరి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బూరుగు శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, జక్కని నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవదాస్, నల్ల పరుశరాం, జిల్లా కార్యదర్శి తేల్లా పూర్ణచందర్, బోయినిపల్లి మండల అధ్యక్షులు ఏరువా రఘునాథ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, చందుర్తి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, వేముల మండల అధ్యక్షుడు లావు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, గడప మధుకర్, కోనరావుపేట మండల అధ్యక్షుడు వెంగలి మహేష్, ప్రధాన కార్యదర్శి వనపర్తి వెంకటేష్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, రుద్రంగి మండల అధ్యక్షుడు పెరుమాండ్ల హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి కాట్నపల్లి రమణారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు గుమ్మడి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

**- డివిజన్ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తా - ఒక్కసారి ఆశీర్వదించి, అవకాశం కల్పించండి**
**- 14 వ డివిజన్ కార్పోరేటర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి : గడ్డి ప్రదీప్ - అట్టహాసంగా జరిగిన ప్రదీప్ నామినేషన్ దాఖలు**






**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్‌లో మున్సిపల్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా గడ్డి ప్రదీప్ బరిలోకి దిగారు. స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే అభ్యర్థిగా గడ్డి ప్రదీప్‌ను పార్టీ ప్రకటించింది. ఈ మేరకు గడ్డి ప్రదీప్ తన శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంగరంగ వైభవంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా డివిజన్ అంతటా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా గడ్డి ప్రదీప్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర అభివృద్ధిలో 14వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వెంటనే పరిష్కార మార్గాలు చూపిస్తాను. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాను. గంగుల కమలాకర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తాను. ప్రజల ఆశీస్సులతో గెలిచి, డివిజన్ సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తాను" అని అన్నారు. ఒక్కసారి ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజారిటీ గెలిపించి, అవకాశం కల్పించాలని డివిజన్ ప్రజలకు ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థి ప్రదీప్ కు మద్దతు తెలిపారు.

## గ్రామాభివృద్ధితోపాటు ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తున్న నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్

**- శివ కళ్యాణానికి ముస్తాబవుతున్న ఆలయాలు**
**- భక్తులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**
**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో శివ కళ్యాణ మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి సహిత ఆలయం, శ్రీ రాములోరి ఆలయాలను క్షేత్ర స్థాయిలో శుద్ధి చేసి భక్తుల కోసం శుభ్రంగా తీర్చిదిద్దారు. ఆలయాల పరిసరాల్లో పారిశుధ్య పనులు పూర్తిచేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సౌకర్యవంతంగా రూపొందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న శివ కళ్యాణాన్ని గ్రామంలో భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరపాలనే ఉద్దేశంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, గ్రామస్తులంతా కలిసి శివ కళ్యాణాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువలకు కూడా ప్రాధాన్యం ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ గౌరవానికి ప్రతీక కేసీఆర్

**- కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే**
**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తడగొండ మాజీ సర్పంచ్ : చిందం రమేష్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌పై అనవసర ఆరోపణలు, విమర్శలు చేయడం ద్వారా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రైతులు, పేదలు, అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అలాంటి నాయకుడిని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని చిందం రమేష్ ధీమా వ్యక్తం చేశారు.

## సేవ - అభివృద్ధి నినాదంతో మూడోసారి బరిలో నరాల శేఖర్

**- 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జన బలంతో శేఖర్ నామినేషన్ దాఖలు**
**- అభివృద్దే ఆయుధం - హ్యాట్రిక్ విజయం దిశగా నరాల శేఖర్ ముందడుగు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేడి వాతావరణంలో 21వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ శుక్రవారం భారీ జనసందోహం మధ్య తన నామినేషన్‌ను దాఖలు చేశారు. మూడోసారి బరిలో నిలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలనే ధీమాతో ఆయన ప్రజల ముందుకు వచ్చారు. గత పదేళ్లుగా 21వ వార్డులో నరాల కుటుంబానికే ప్రజలు పట్టం కడుతున్న నేపథ్యం తెలిసిందే. వేములవాడ మున్సిపాలిటీగా మారిన తొలి ఎన్నికల్లో ఆయన భార్య నరాల సౌజన్య కౌన్సిలర్‌గా ఎన్నికై విశేష సేవలు అందించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో నరాల శేఖర్ స్వయంగా బరిలోకి దిగి విజయం సాధించి, కౌన్సిలర్‌గా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించారు. వార్డులో ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించే నాయకుడిగా నరాల శేఖర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రభుత్వ నిధులను సమర్థంగా సమీకరించి డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌళిక వసతుల కల్పనలో 21వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దారు. ఈ అభివృద్ధి పనులను వార్డు ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో క్రమశిక్షణతో చురుగ్గా పాల్గొంటూనే, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుడిగా బిఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఆయనకు మంచి పేరు ఉంది. మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసి వార్డును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మరో అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరుతున్నారు. ఈసారి కూడా ప్రజల మద్దతుతో మూడోసారి హ్యాట్రిక్ విజయం ఖాయం అన్న నమ్మకాన్ని ఆయన సన్నిహితులు, వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## సమాన హక్కులే లక్ష్యంగా - సివిల్ రైట్స్ డే

**- సమానత్వానికి పునరంకితమవుదాం**
**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు : కొట్టెపల్లి సుధాకర్**
**- వివక్షకు చోటు లేదు - చట్టమే "రక్ష"**
**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు కొట్టెపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో "సివిల్ రైట్స్ డే" ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అట్రాసిటీ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా కమిటీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఎవరికైనా వేధింపులు ఎదురైతే భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి వివక్షకు చోటు ఉండకూడదని, అన్ని వర్గాల ప్రజలు సౌహార్దంతో జీవించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, బాధితులకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మండల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలే సమాజానికి దిక్సూచి

**- నీలోజిపల్లి సర్పంచ్ : అనుముల భాస్కర్**
**- సర్పంచ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం - నివాళులు**




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, "అహింస, సత్యం, సేవ భావనలే గాంధీజీ మనకు ఇచ్చిన మహత్తర సందేశం. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తేనే సమాజంలో శాంతి, సమానత్వం సాధ్యమవుతాయి. గ్రామాభివృద్ధిలోనూ, ప్రజాసేవలోనూ గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరం ఆచరించాలి" అని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర గోడప్రతులు విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

**- ఇంచార్జి కలెక్టర్‌కు జాతర ఆహ్వానం అందజేసిన ఆలయ ఈఓ : రమాదేవి**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో ఈ నెల 14వ తేదీ నుంచి జరగనున్న మహా శివరాత్రి జాతరకు సంబంధించిన గోడ ప్రతులను (పోస్టర్లను) ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ అనంతరం ఆలయ ఈఓతో పాటు అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు మహా శివరాత్రి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిసరాలలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15వ తేదీన ప్రధాన మహా శివరాత్రి పర్వదిన జాతర జరగనున్నదని వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆమె, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన వసతులు సమృద్ధిగా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఆలయ ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి. శ్రావణ్, జి. అశోక్, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో సీఎం కప్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండలం పరిధిలోని శుక్రవారం నాడు రెడ్డిపల్లి హైస్కూల్లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహిస్తోంది. ఈ పోటీలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా పలు క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి. క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరసింగ్, పీడీ ఆంజనేయులు, శ్రీకాంత్, ఆఫ్రీన్, స్వాతి, రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనారు.

# మార్కెట్‌లో "స్వార్థం కోసం నిలువెత్తు సాక్ష్యం సమాధి"

- బోయిన్ పల్లి మార్కెట్లో సొంత పెత్తనం ఎక్కువే.? అడిగెవాడ లేడునుకోకండి, కొత్త సెక్రటరీ ఖతర్నాక్.?
- రెండున్నర దశాబ్దాల ఇనుప స్తంభాన్ని తొలగిస్తూ అడ్డంగా దొరికిపోయిన సదరు కమీషన్ ఏజెంట్.
- గతంలో లేని ఇబ్బంది ఇప్పుడు కొత్తగా ఎదురౌతున్నాయా.? ఆ దూకుడు ఎందుకు.
- కమిటీలో ఉంటే స్పెషల్ పవర్స్ ఉంటాయా.? నేను ఇంతే సీతయ్యను అంటే సెక్రటరీ చర్యలు తీసుకోక తప్పదు!
- ప్రభుత్వం ఆస్తి ధ్వంసం చేస్తే బిఎన్ఎస్ చట్టం ప్రకారం (పిడిపిపి)ప్రివెన్షన్ ఆఫ్ డామేజ్ టూ పబ్లిక్ ప్రాపర్టీ. ?

(నాన్ బెయిలబుల్ ఎఫెన్స్) సెక్షన్:427 కింద కేసు నమోదు చేయోచ్చు.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో కమీషన్ ఏజెంట్ల పొకడలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. చివరకు ప్రభుత్వ ఆస్తిని సైతం కబ్జా,కూల్చి వేయడం పరిపాటిగా మారిందని మేధావులు



అభిప్రాయపడుతున్నారు. అడిగెవాడు లేదని ఎంతకైనా తెగబడుతున్న వైనం కేవలం బోయిన్ పల్లి మార్కెట్లో మాత్రమే కోకొల్లలుగా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ లో గత మూడు రోజుల క్రితం మార్కెట్ గ్రౌండ్లో విద్యుత్ స్తంభం అడ్డంగా ఉందని ఏకంగా సదరు కమీషన్ ఏజెంట్ తొలగించే ప్రయత్నం చేశారు. దీని వల్ల ఆయనకు వ్యాపారానికి మరింతగా వెసులుబాటు కలుగుతుందని ఆశించి అడ్డుగా ఉన్న స్తంభాన్ని తొలగిస్తున్న సమయంలో పలువురు అడ్డు తగలగా మార్కెట్లో పెద్ద గొడవకే దారి తీస్తుంది. అసలు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో సుమారు:174 మంది కమీషన్ ఏజెంట్లు ఉండగా, సదురు కమీషన్ ఏజెంట్ కి స్పెషల్ పవర్స్ ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. అంటే కమిటీలో సభ్యుడిగా



కొనసాగుతున్న వ్యక్తులకు రాజ్యాంగ ఏమైనా స్పెషల్ పవర్స్ కల్పించిందా అని ఒకరి నొకరు గుసగుసలు. అది గాక ఏదైనా నిర్మాణం చేపడుతే అధికారులు అనుమతులు తప్పనిసరి. అలాంటిది ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మాణ వస్తువులు తెచ్చి పనులు మొదలు పెట్టడం ఎంత వరకు సమంజసం అని పలువురు నిలదీస్తున్నారు. మరో విషయం ఏమిటంటే అసలు మార్కెట్ గ్రౌండ్లో ఉన్న విద్యుత్ స్తంభం ఎవ్వరికీ అడ్డు కానీ ఇబ్బందులు ఎదురొవ్వట్లేదు!
అలాంటిది సదరు కమీషన్ ఏజెంట్ ఎలా గొయ్యి తీసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అలాగే మార్కెట్లో పలువురు మధ్య మూడు రోజుల క్రితం ఈ గొడవ చినికి చినికి గాలివానలా మారుతున్న సమయంలో మార్కెట్ సెక్రటరీ వేంకటేశం అందరితో మాట్లాడి, యాథవిధంగా విద్యుత్ స్తంభం ఇక్కడే ఉంటుందని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. వాస్తవానికి అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆస్తిని నష్టం కలిగిస్తే వారి పై బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం (పిడిపిపి) ప్రివెన్షన్ ఆఫ్ డామేజ్ టూ పబ్లిక్ ప్రాపర్టీ. ఇది నాన్ బెయిలబుల్ కేసు. అలాగే సెక్షన్ 427 కింద కేసు నమోదు చేయోచ్చు! ఉన్నతాధికారులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే సదరు కమీషన్ ఏజెంట్ కు మార్కెటింగ్ శాఖ జారీ చేసిన లైసెన్స్ రద్దు అవుతుంది?కానీ ఎవ్వరైనా శిఇలాంటి చర్యలకు పాల్పడితే శిక్షర్హులే. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో



గతంలో 2011 నుంచి 2017 వరకు ఎన్నో విలువైన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి పలువురు వారి వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నారు. ఉదాహరణకు దుకాణాలను ఆనుకొని ఉన్న పవర్ రూమ్స్, మరుగు దొడ్లు, ఆటో స్టాండ్, చెత్త కుండీలు, సమాధులను సైతం వదలని సొంబాలు, మంచి నీటి ట్యాంక్, ఖాళీగా ఉన్న ప్రభుత్వ షాపులు మొదలైనవి ధ్వంసం చేసిన దాఖలాలు లేకపోలేవు! ఇలా మొదలు పెడితే చాంతాడంత క్యూ పాపాల చిట్టా తేరమీదికి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర మాని, కమీషన్ దార్లు చెప్పుతున్న కట్టుకథలు వదిలి వాస్తవాల వైపు అడుగులు వేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. జాగ ఖాళీ కనిపిస్తే చాలు కాంట వాలిపోతుంది బ్రదర్ అంటున్నారు అస్మదియులు.

### - మార్కెట్ సెక్రటరీ వివరణ

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత మూడు రోజుల క్రితం సదరు కమీషన్ ఏజెంట్ అనుమతులు లేకుండా విద్యుత్ స్తంభం తొలగిస్తుండడం అధికారులు దృష్టికి వచ్చిన విషయం వాస్తవమే అని సెక్రటరీ వేంకటేశం తెలిపారు. అసలు విషయం ఏమిటంటే సదరు లైసెన్స్ దారులు కమిటీ చైర్మన్ స్నీ కలిసి అడ్డుగా ఉన్న స్తంభాన్ని తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చైర్మన్ సెక్రటరీ వేంకటేశంకి దుర్గా అండ్ కం. వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ తన దృష్టికి చిన్న సమస్య అని, అడ్డుగా ఉన్న స్తంభాన్ని తొలగిస్తున్నట్లు ఆయన వివరించారు. వాస్తవం ఏమిటో గమనించి న్యాయం చేయండి అంటూ సూచనప్రాయంగా తెలిపారు. సెక్రటరీ వేంకటేశం ఆన్ లైన్లో వివరణ కోరగా, గ్రేడ్ వన్ అధికారి మధులిక ఇచ్చిన నివేదిక ఆధారంగా విద్యుత్ స్తంభం తొలగించాల్సిన అవసరం లేదని, అలాగే గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న స్తంభం చాలా దృఢంగా ఉందన్నారు. అదిగాక ఒక వేళ సదరు కమీషన్ ఏజెంట్ దుర్గా అండ్ కం:నిర్వాహకులు ప్రభుత్వ ఆస్తిని డామేజ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇంటర్వెన్షనల్ రేడియాలజీలో అపోలో వైద్యుల అద్భుతం

**-'వైద్యో నారాయణో హరి' అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ సురేష్ గిరగని**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగం రోగులకు కొత్త జీవితం ఇస్తోంది. ఈ విభాగానికి నేతృత్వం వహిస్తున్న డాక్టర్ సురేష్ గిరగని తన అసాధారణ నైపుణ్యం, అనుభవం, మానవీయ దృక్పథంతో వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సూక్ష్మ చికిత్సా విధానాలతో పెద్ద శస్త్రచికిత్సల అవసరం లేకుండా క్లిష్టమైన వ్యాధులకు పరిష్కారం చూపడం డాక్టర్ సురేష్ గిరగని ప్రత్యేకత. 100 శాతం సక్సెస్ రేట్ నమోదు చేస్తూ, వందలాది మంది రోగులకు నొప్పి లేని, సురక్షితమైన చికిత్స అందిస్తున్నారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా రక్తనాళాల సమస్యలు, ట్యూమర్లు, లివర్, కిడ్నీ సంబంధిత క్లిష్ట వ్యాధులకు వేగవంతమైన చికిత్స అందిస్తూ రోగుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. చికిత్స తర్వాత రోగులు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితానికి చేరుకోవడమే తన ఏకైక లక్ష్యమని డాక్టర్ సురేష్ గిరగని స్పష్టంగా చెబుతున్నారు.డాక్టర్ వద్దకు వచ్చిన ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిలా చూసుకుంటూ, వ్యాధిపై అవగాహన కల్పించి ధైర్యం నూరిపోసే తీరే ఆయనను మరింత ప్రత్యేకంగా నిలబెడుతోంది. రోగులే కాదు, వైద్య వర్గాలు కూడా ఆయన సేవలను ప్రశంసలతో కొనియాడుతున్నాయి.నేటి కార్పొరేట్ వైద్య వ్యవస్థలోనూ మానవత్వానికి ప్రాధాన్యం ఇస్తూ, సేవే లక్ష్యంగా పనిచేస్తున్న డాక్టర్ సురేష్ గిరగని నిజంగా 'వైద్యో నారాయణో హరి' అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం అని రోగులు అంటున్నారు.

# సిగాచి బాధితులకు పరిహారం

## - ప్రభుత్వ తీరుపై హైకోర్టు ఆగ్రహం

- ప్రభుత్వం తీరుపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం
- పరిహారం ఎప్పుడు, ఎంత ఇస్తారో చెప్పాలంటూ ప్రశ్నలు
- కంపెనీతో పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ డైరెక్టర్లకు నోటీసులు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంగారెడ్డి జిల్లా సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పరిహారం పంపిణీలో జాప్యం, స్పష్టత లేకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో 56 మంది దుర్మరణం చెందగా, 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బాధితులకు పరిహారం అందించాలని, ఘటనపై సిట్ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వ తీరును తప్పుబట్టింది. "పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు? ఎంత ఇస్తున్నారు? అసలు ఎప్పుడు ఇస్తారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పరిహారం పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కంపెనీని, ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసులో ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలిని సుమోటోగా ప్రతివాదులుగా చేర్చింది. కంపెనీ ప్రకటించిన పరిహారంతో పాటు చట్టప్రకారం అందాల్సిన ప్రయోజనాల వివరాలను సమర్పించాలని వారికి నోటీసులు జారీ చేసింది.

# జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ వద్ద రోడ్డు నరకం

- సీసీ రోడ్డు పనుల నిర్లక్ష్యంతో రోగుల అవస్థలు
- ఎమర్జెన్సీ అంబులెన్స్‌కే దారి లేని దుస్థితి
- రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా తీర్చాలని ప్రజల విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ నగరంలోని ప్రఖ్యాత జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ పరిసరాల రోడ్లు ప్రస్తుతం రోగులకు, వారి బంధువులకు నరకప్రాయంగా మారాయి. సీసీ రోడ్డు పనులు చేపట్టిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడంలో విఫలమవడంతో



నిత్యం తీవ్ర ట్రాఫిక్ జామ్‌లు కలుగుతున్నాయి. ధూళి, గుంతలతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది.

### రోడ్డుతో ఆగిపోతున్న అంబులెన్స్‌లు

ఎమర్జెన్సీ కేసులతో వచ్చే అంబులెన్సు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుని నిమిషాల తరబడి ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రాణాలతో పోరాడుతున్న రోగులకు సమయమే ప్రాణం అయిన అధికారుల నిర్లక్ష్యం రోగుల జీవితాలతో ఆటలాడుతోంది అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్పిటల్స్ ఉన్న ప్రాంతాలలో రోడ్ల మరమ్మత్తులు యుద్ధ ప్రతిపాదికన చేయాలని వారాలకొద్దీ నెలలకొద్ది చేయడంతో రోగుల వారి బంధువుల, వాహనాల పరిస్థితి అత్యంత దారుణంగా తయారయింది.

### రోగుల బంధువుల ఆవేదన..

హాస్పిటల్‌కు చికిత్స కోసం వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారు.
"హాస్పిటల్ వరకు చేరడమే పెద్ద యుద్ధం అయిపోయింది. రోడ్డు పరిస్థితి చూస్తే అధికారులు బాధ్యతలు నిర్వహించడం లేదా అనిపిస్తోంది రోడ్డు విస్తరణ లేక ఒక సమస్య అయితే రోడ్డు మరమ్మత్తుల పేరుతో తవ్వి వదిలేయడం దారుణంగా మారింది. ఇక్కడ ఇంత దారుణ పరిస్థితిలో ఉంటే అధికారులు అసలు సమస్యను పట్టించుకుంటున్నారా అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రోజంతా ట్రాఫిక్ జామ్, వాహనదారుల గగ్గోలు

అపోలో హాస్పిటల్‌కు వెళ్లే అన్ని దారులూ రోజంతా ట్రాఫిక్‌తో నిండిపోతున్నాయి. సరైన ప్లానింగ్ లేకుండా రోడ్డు పనులు చేపట్టడం వల్ల సాధారణ వాహనదారులు కూడా గంటల తరబడి జామ్‌లో చిక్కుకుంటున్నారు. రోడ్డు విస్తరణ చేపట్టి, పనులు వేగంగా పూర్తి చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇంజనీరింగ్ అధికారుల మౌనం..

అపోలో హాస్పిటల్ చుట్టుపక్కల రోడ్ల తో
ఇంత తీవ్రమైన పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. కనీసం హాస్పిటల్ రోడ్లయినా ప్రత్యేకంగా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అధికారులు, పాలకులు స్పందించి సీసీ రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమర్జెన్సీ అంబులెన్స్‌కు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇదేనా స్మార్ట్ సిటీ.?

ప్రాణాలను కాపాడే హాస్పిటల్ ల వద్దే ఈ స్థాయి నిర్లక్ష్యం కొనసాగితే, హైదరాబాద్ "స్మార్ట్ సిటీ" హోదా మాటలకే పరిమితమవుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలకుల మాటల్లో ఉన్నంత స్మార్ట్ పనులలో ఎక్కడ కనిపించడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అపోలో హాస్పిటల్ రోడ్డు సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రముఖులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా లంగర్ హౌజ్ లోని బాపు ఘాట్ వద్ద నివాళులు అర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,ఇతర ముఖ్య నేతలు.బాపు ఘాట్ లో సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నేతలు.అనంతరం బాపు ఘాట్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నేతలు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588